## ప్రవేశ నిబంధనలు :

**M.A. ఎకనామిక్స్ కోర్సులో ప్రవేశం కోరు విద్యార్థినీ, విద్యార్థులు ఈ క్రింది అంశాలను గమనించవలెను.**

1. పాస్ మార్కులతో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి B.A. డిగ్రీలో ఉత్తీర్ణులై ఎకనామిక్స్ ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి.
2. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంచే నిర్వహించబడు **AKNU** ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలి
3. **AKNU**లో అర్హత సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా కౌన్సిలింగ్‌కు హాజరు కావలెను.
4. కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశం పొంది అర్హులైన ఎస్.సి., ఎస్.టి. బి.సి., ఓ.బి.సి. విద్యార్థినీ, విద్యార్థులకు ఫీజు రిఎంబర్స్‌మెంట్ వర్తిస్తుంది.
5. సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరంనకు అనుబంధ కళాశాలగా గుర్తింపు పొందియున్నది.

**మరిన్ని వివరములకు సంప్రదించండి**


**ఆఫీసు ఫోన్ : 08812 - 232137, 226986**
**సెల్ : 98662 11744, 77804 97059**





**Post Graduate Courses**
**SIR C.R.REDDY COLLEGE**
**ELURU - 534 007 AP.**
Thrice Accredited at level 'A' by NAAC, Bangalore
e-mail: sircrrpgcourses@gmail.com


# మాస్టర్ ఆఫ్ ఎకనామిక్స్ (M.A. ECONOMICS)

## పిజి కోర్సులు

## సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల, ఏలూరు.

### ఆదికవి నన్నయ యూనివర్శిటీకి (AKNU) అనుబంధ సంస్థ

అర్థశాస్త్రం ఒక సామాజిక మానవీయ శాస్త్రం. ఇది శాస్త్ర రూపం దాల్చి 200 సంవత్సరాలు గడిచింది. దీనిని సామాజిక శాస్త్రాల మాతృనిలయంగా పేర్కొనబడింది. మానవుడు, అతని శ్రేయస్సును మరియు మానవ ప్రవర్తననూ, వైవిధ్యమున్న ప్రజల మధ్య వస్తువులను ఏవిధంగా పంపిణీ చేయాలన్న విషయాలను గూర్చి చర్చించే శాస్త్రంగా అర్థశాస్త్రం విశిష్టమయిన పేరు ప్రఖ్యాతలు పొందింది. అర్థశాస్త్రం ప్రజల ఆర్థికపరమయిన ప్రవర్తననూ, దాని ఫలితాలనూ విశ్లేషణ చేస్తుంది. ఇది వస్తు సేవల ఉత్పత్తి, అధ్యయనం చేస్తుంది. అర్థశాస్త్రమునందు విశేషమయిన ప్రతిభ కనబర్చిన వారికి 1969 నుంచి అత్యున్నత పురస్కారమయిన నోబెల్ బహుమతి ఇస్తున్నారు. మన భారతదేశానికి చెందిన భారతరత్న అవార్డు గ్రహీత అమర్త్యసేన్ కు 1998 లో అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది, ప్రస్తుత ప్రణాళిక యుగంలో ఆర్థికాభివృద్ధికి, అర్థశాస్త్ర అధ్యయనం ఎంతో ఉపయోగకరం. భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి, వనరుల సమతౌల్య వినియోగానికి అర్థశాస్త్ర సేవలు అనిర్వచనీయమయినవి.

పశ్చిమగోదావరి జిల్లా మరియు పరిసర ప్రాంతవాసులకు ఉన్నత విద్యావకాశాలను అందుబాటులోకి తేవాలనే సదుద్దేశ్యంతో దాతలు, పురప్రముఖులు, సంఘ సేవకులు, మరియు విద్యావేత్తల ఉమ్మడి కృషితో జూలై, 4,1945 వ సంవత్సరంలో సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల ఆవిర్భవించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం తొలి ఉపాధ్యక్షులు, విద్యావేత్త, సర్ కట్టమంచి రామలింగారెడ్డి గారి అమృత హస్తాలతో వారి పేరున కళాశాల ప్రారంభించబడింది. అనతికాలంలోనే అనేక కోర్సులు ఈ కళాశాలలో ప్రారంభించబడ్డాయి. సర్ సి.ఆర్.రెడ్డి కళాశాలలో ఉన్న సౌకర్యాలను మరియు సిబ్బంది సామర్థ్యాన్ని పరిగణించి యూనివర్శిటీ గ్రాంట్ల సంఘం **(UGC)** "స్వయంప్రతిపత్తి హోదా" **(AUTONOMOUS)** ను కల్పించింది. అదేవిధంగా ఈ కళాశాల, **'NAAC'** బెంగళూరువారి నుండి 3 సార్లు **'A'** గ్రేడ్ కళాశాలగా గుర్తింపు పొందింది.

విద్యాభివృద్ధి పట్ల యాజమాన్యానికి ఉన్న ఆసక్తి కారణంగా అనేక కాలేజీలు కాలానుగుణంగా ప్రారంభించబడ్డాయి. సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, బి.ఇడి., ఫార్మశీ, మహిళా కళాశాల, పబ్లిక్ స్కూల్ వంటి సంస్థల స్థాపన ద్వారా విద్యార్థి లోకానికి చక్కటి విద్యావకాశాలను అందుబాటులోకి తేవటం జరిగింది. ప్రస్తుత పాలకవర్గ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి రాంబాబుగారు, కార్యదర్శి శ్రీ ఎన్.వి.కె.దుర్గారావు గార్ల సారధ్యంలో ఈ విద్యాసంస్థలు అన్నీ గణనీయమైనటువంటి అభివృద్ధిని సాధిస్తున్నాయి.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ 1986 సంవత్సరంలో స్థాపించబడింది. డిపార్ట్‌మెంటు స్థాపించబడినప్పటి నుండి విద్యావంతులయిన, నైపుణ్యం కలిగిన అధ్యాపకులు డిపార్టుమెంటునందు నియమించబడినారు. 1986 నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం యొక్క అనుబంధ సంస్థగా ఉంటూ 2000-2001 నుండి విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం సెమిస్టర్ వ్యవస్థ పరిధిలోనికి వచ్చింది. 2016-17 నుంచి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యొక్క అనుబంధ సంస్థగా రూపొందింది. ప్రపంచీకరణలో మార్పు ఫలితంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా యు.జి.సి యొక్క జాతీయ మోడల్ సిలబస్ సూచించిన విధంగా సిలబస్ పునరుద్ధించబడింది. ప్రతి సంవత్సరం అనుభవజ్ఞులైన అధ్యాపకులద్వారా వివిధ అంశాలపై డిపార్టుమెంటు సెమినార్లు నిర్వహిస్తుంది. అధ్యాపకుల మార్గనిర్దేశంలో విద్యార్థులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పోటీపరీక్షలయందు మరియు ప్రతిష్టాత్మక సంస్థలలో ఎంపిక కాబడుతున్నారు. యుజి & పిజి గ్రంథాలయాలలో అధ్యాపకులు మరియు విద్యార్థుల అవసరాలను తీర్చడానికి జ్ఞానాన్ని పెంపొందించటానికి ఎకనామిక్స్ గ్రంధాలతోపాటు చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

విద్యార్థుల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారితో స్నేహపూర్వకంగా ఉంటూ 'నేర్చుకుంటూ - తెలుసుకోండి' అనే భావనను ప్రోత్సహించడానికి అకడమిక్ జ్ఞానంతోపాటు విలువల ఆధారిత విద్యను అందిస్తున్నాము. విద్యార్థులలో ఆత్మవిశ్వాసమును మరియు సానుకూల దృక్పథమును నిర్మించడానికి ప్రయత్నిస్తున్నాము.

## అవకాశాలు

**అర్థశాస్త్రము నందు డిగ్రీ పొందిన వ్యక్తులకు అనేకమయిన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి.**

- **అధ్యాపక వృత్తిని ఎంచుకునేవారు ఎం.ఫిల్. పి. హెచ్. డి. కోర్సులు చేయడానికి అర్హులు.**
- **కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పోటీపరీక్షలకు అర్హులు.**
- **ప్రభుత్వాలకు మరియు సంస్థలకు స్వయంగా ఆర్థిక విధాన రూపకల్పనలో కన్సల్టెంట్స్‌గా సేవలు అందించవచ్చును.**
- **పేరుపొందిన 'మెకన్సీ'వంటి విశ్లేషణ సంస్థలలో రాణించవచ్చును.**
- **అంతర్జాతీయ సంస్థలయిన ఐ.ఎమ్.ఎఫ్. వరల్డ్ బ్యాంక్‌లలో ఉపాధి పొందవచ్చును.**
- **ఎన్. జి. ఓ. సంస్థల యందు సేవలు అందించవచ్చును.**